Sakshi

01-11/07/16



హరితహారంలో భాగంగా హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటనున్న ప్రాంతాలను సంస్థ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. సంస్థ ఆధ్వర్యంలో 36 చోట్ల 1.20 లక్షల మొక్కలను మెట్రో కారిడార్లలో నాటనున్నట్లు ఆయన తెలిపారు. తార్నాక, ఉప్పల్ క్రాస్‌రోడ్స్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, చైతన్యపురి, జీఎన్‌రెడ్డి నగర్, ఆర్‌సీఐ తదితర ప్రాంతాల్లో ఆయన ఏర్పాట్లను పరిశీలించారు.